పూలే స్ఫూర్తితో బీఆర్ఎస్ పదేండ్ల పాలన

జయంతి సందర్భంగా స్మరించుకున్న పార్టీ అధినేత కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): బహుజన బాంధవుడు మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో పడేండ్లపాటు తెలంగాణలో తమ పాలన కొనసాగిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. గురువారం పూలే 198వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, దేశానికి అందించిన సమసమాజ సేవలను గుర్తుచేసుకున్నారు. సబ్బండ వర్ణాల కోసం తమ పదేండ్ల పాలనా కాలంలో అనేక కార్యక్రమాలను అమలు చేశామని, ఫలితంగా సామాజిక ప్రగతి చేకూరిందని పేర్కొన్నారు. తమ పాలనలో అమలైన పథకాలు బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని ద్విగుణీకృతం చేసి అన్నిరంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపాయని, అదే స్ఫూర్తి, కార్యాచరణ కొనసాగాలని కేసీఆర్ ఆకాంక్షించారు. తెలంగాణలో బహుజన కులాలు అన్నిరంగాల్లో సమానత్వం సాధించడమే పూలేకు ఘనమైన నివాళిగా పేర్కొన్నారు.

పూలే జీవితం ఆదర్శనీయం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం పూలే జయంతి సందర్భంగా ఆయన త్యాగాలను, స మాజానికి చేసిన సేవలను సీఎం గుర్తుచేసుకున్నారు.

'విజయ' ధాన్యాన్ని కొంటాం

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ప్రకటన

గుండాల, ఏప్రిల్ 10 : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రానికి చెందిన మహిళా రైతు బండి విజయ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ తెలిపారు. బుధవారం నమస్తే తెలంగాణలో 'పది రోజులైనా ధాన్యం కొంటలేరు' శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. బండి విజయ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని ఏఈవో క్రాంతికుమార్ పరిశీలించి తేమ శాతాన్ని నిర్ధారించారు. 170 బస్తాల ధాన్యంలో 75 బస్తాల ధాన్యం తేమ శాతం సరిగ్గానే ఉండటంతో ఆ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా ఆదేశాలు జారీ చేశామని, మిగిలిన ధాన్యం తేమ శాతం రాగానే తూకం వేస్తామని ఆయన పేర్కొన్నారు.

44% స్కూళ్లల్లో ఎన్‌రోల్‌మెంట్ 50లోపే!

- 1,213 స్కూళ్లల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్
- పీఏబీ తాజా నివేదికలో వెల్లడి
- సమగ్రశిక్ష ప్రాజెక్ట్‌కు 1,907 కోట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని 44% స్కూళ్లల్లో ఎన్‌రోల్‌మెంట్ 50 మంది లోపే ఉన్నదని సమగ్రశిక్ష ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు (పీఏబీ) నివేదిక పేర్కొన్నది. 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి పీఏబీ నివేదికను కేంద్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. వచ్చే విద్యా సంవత్సరంలో రూ.1,907 కోట్లు ఖర్చుచేసేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందులో కేంద్రం వాటాగా రూ.1,148 కోట్లు, రాష్ట్రం వాటాగా రూ.759 కోట్లు ఖర్చుచేసేందుకు కేంద్రం పచ్చజెండా ఊపింది. రాష్ట్ర విద్యాశాఖ సమర్పించిన వివరాలను ఆధారంగా చేసుకుని ఆయా అంశాలనే కేంద్రం పీఏబీ నివేదికలో ప్రస్తావించింది. ఈ ఏడాది ఆమోదించిన బడ్జెట్‌ను విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, కేజీబీవీలు, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లు, ఎంఆర్‌సీ, సీఆర్‌సీ గ్రాంట్స్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలతోపాటు సివిల్‌వర్క్స్, స్మార్ట్‌క్లాస్ రూంలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏర్పాటు తదితర అవసరాల కోసం వినియోగిస్తారు. ఈ నిధుల్లో ఎక్కువ మొత్తం ఉద్యోగుల జీతాలకు వెళ్లనున్నాయి. దీంతో మౌలిక వసతుల కల్పనకు పెద్దగా అవకాశం ఉండదని భావిస్తున్నారు.

నివేదికలోని ముఖ్యాంశాలు

- రాష్ట్రంలో మొత్తం ప్రభుత్వ స్కూళ్లు 30,023. వీటిలో జీరో ఎన్‌రోల్‌మెంట్ స్కూళ్లు 1,213.
- 13,364 స్కూళ్లల్లో ఎన్‌రోల్‌మెంట్ సంఖ్య 50 మంది లోపే.
- రాష్ట్రంలో 5,821 స్కూళ్లు సింగిల్ టీచర్‌తో నడుస్తున్నాయి.
- రాష్ట్రంలో దివ్యాంగులకు టాయిలెట్లు లేని స్కూళ్లు 15.45% ఉండగా, బాలికల టాయిలెట్లు లేని స్కూళ్లు 9.44% ఉన్నాయి.
- ఇంటిగ్రేటెడ్ సైన్స్‌ల్యాబ్‌లు లేని స్కూళ్లు 18.19%, ఐసీటీ ల్యాబుల్లేనివి 11.7%, స్కిల్ ఎడ్యుకేషనల్ ల్యాబ్‌లు లేని స్కూళ్లు 71% ఉన్నాయి.
- ఎస్సీఈఆర్టీలో మంజూరైన పోస్టుల్లో 46.15% పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డైట్ కాలేజీల్లో 67.83% పోస్టులది అదే పరిస్థితి.

రాధాకిషన్‌రావుపై మరో కేసు

బంజారాహిల్స్, ఏప్రిల్ 10: ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టై విచారణ ఎదుర్కొంటున్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం మరో కేసు నమోదైంది. తమ సంస్థ డైరెక్టర్ల మధ్య తలెత్తిన వివాదంలో జోక్యం చేసుకొని, తనను బెదిరించి బలవంతంగా షేర్లు లాక్కొని, కంపెనీ నుంచి బయటకు గెంటేశారని ఓ వ్యాపారవేత్త ఫిర్యాదు చేశారు. మణికొండవాసి వేణుమాధవ్ చెన్నుపాటి హార్వర్డ్ వర్సిటీలో ఎంబీఏ చదివి కొన్నాళ్లు వరల్డ్ బ్యాంకులో పనిచేశారు. 2011లో జూబ్లీహిల్స్ కేంద్రంగా క్రియా హెల్త్‌కేర్ సంస్థను నెలకొల్పి ఏపీలో అర్బన్ హెల్త్‌కేర్ సెంటర్ల ఏర్పాటు, నిర్వహణ, ఎమర్జెన్సీ సేవలు, అంబులెన్స్‌ల నిర్వహణ తదితర కార్యక్రమాలను చేపట్టారు. సంస్థలో వేణుమాధవ్ వాటాగా ఉన్న 60 శాతం షేర్లను తమకు అమ్మేయాలని మిగతా డైరెక్టర్లు ఒత్తిడి తెచ్చారు. ఈ విషయంలో డైరెక్టర్ల మధ్య వివాదం ముదిరి పోలీసులను ఆశ్రయించారు. 2018 నవంబర్‌లో ఈ సమస్యను పరిష్కరించేందుకు రంగంలోకి దిగిన అప్పటి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు.. ఆ బాధ్యతలను అప్పటి టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ గట్టుమల్లుకు అప్పగించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రాధాకిషన్‌రావు, గట్టుమల్లు, మల్లికార్జున్, కృష్ణారావు, గోపాల్, రాజ్, రవి, బాలాజీతోపాటు ఇతర వ్యక్తులపై ఐపీసీ 386, 365, 341, 120 (బీ) రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులోప్రత్యేక పీపీగా సాంబశివారెడ్డి

ఫోన్ల ట్యాపింగ్ కేసులో ప్రభుత్వం తరపున వాదించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సాంబశివారెడ్డి నియమిస్తూ తెలంగాణ స్టేట్ డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఉత్తర్వు జారీ చేసింది.

రాజీవ్ రతన్‌కు నివాళి

గుండెపోటుతో మృతిచెందిన తెలంగాణ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ రతన్ పార్థివదేహానికి బుధవారం పలువురు నివాళులర్పించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు మాక్ ప్రాజెక్ట్‌లోని ఆయన నివాసంలో ఉంచిన పార్థివదేహంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, రంగారెడ్డి కలెక్టర్ శశాంక పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.

-బడంగ్‌పేట్

విద్యా - ఉద్యోగ సమాచారం

మెస్ చార్జీలను వెంటనే చెల్లించాలి: కృష్ణయ్య

ముషీరాబాద్, ఏప్రిల్ 10: పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల మెస్ బిల్లులను వెంటనే చెల్లించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం హైదరాబాద్ విద్యానగర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి కృష్ణయ్య మాట్లాడారు. 10 నెలలుగా హాస్టళ్ల మెస్ బిల్లులు, మూడేండ్ల ఫీజు బకాయిలు విడుదల చేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టల్ మెస్ చార్జీలు, భవనాల అద్దె చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయులా? కాపలాదారులా?

గురుకులాల్లో రాత్రి డ్యూటీలపై ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం

హైదరాబాద్, ఏప్రిల్10 (నమస్తే తెలంగాణ): గురుకుల విద్యాలయాల్లో పనిచేసే ఉపాధ్యాయులను కాపలాదారుల స్థాయికి దిగజార్చొద్దని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య, చావా రవి, సోషల్ వెల్ఫేర్ గురుకుల ఉపాధ్యాయుల విభాగం అధ్యక్షుడు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి శశిధర్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రాత్రి విధుల్లో ఉపాధ్యాయుల సంఖ్యను 2 నుంచి 4కు పెంచుతూ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి ఇటీవల జారీచేసిన ఉత్తర్వులను వారు ఖండించారు.

టెట్ దరఖాస్తుల గడువు 20 వరకు పెంపు

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తుల గడువును విద్యాశాఖ పొడిగించింది. ఈ నెల 10వ తేదీ బుధవారంతో గడువు ముగియగా, 20వ తేదీ వరకు అప్లయి చేసుకునే అవకాశమిచ్చింది. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారు గురువారం నుంచి 20 వరకు ఎడిట్ ఆప్షన్‌తో తప్పులను సవరించుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. కాగా, బుధవారం వరకు పేపర్ -1కు 85,625, పేపర్ 2కు 1,47,618 మొత్తం 2,33,243 దరఖాస్తులొచ్చాయి.

15 వరకు గురుకుల కాలేజీల దరఖాస్తు గడువు

హైదరాబాద్, ఏప్రిల్10 (నమస్తే తెలంగాణ): బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకుల డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రవేశ దరఖాస్తు గడువును ఈ నెల 15 వరకు పొడిగించారు. 12 వరకు ఉన్న గడువును పొడిగిస్తూ టీజీఆర్డీసీ సెట్ కన్వీనర్, తెలంగాణ మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న నిర్వహించే ప్రవేశ పరీక్ష కోసం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులు డిగ్రీ కోర్సుల కోసం ఆన్‌లైన్‌లో tsrdccet.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. 261 బీసీ జూనియర్ కాలేజీల్లో రెగ్యులర్ కోర్సులతోపాటు ఒకేషనల్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం TGRJC CET వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

భూగర్భ జలశాఖ ఉద్యోగాలకు 20న సర్టిఫికెట్ల పరిశీలన

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ) : భూగర్భజలశాఖలోని వివిధ గెజిటెడ్ కేటగిరీల్లో రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ఈనెల 20వ తేదీన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. భూగర్భజలశాఖలో పోస్టుల భర్తీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

లీగల్ సెల్ చైర్మన్‌గా పొన్నం అశోక్‌గౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్‌గా పొన్నం అశోక్‌గౌడ్‌ను నియమిస్తూ ఏఐసీసీ లీగల్ సెల్ జాతీయ కార్యదర్శి విపుల్ మహేశ్వరి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సోదరుడైన పొన్నం అశోక్‌గౌడ్ లీగల్ సెల్‌తోపాటు టీపీసీసీ హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ చైర్మన్ బాధ్యతలు కూడా నిర్వహిస్తారని పేర్కొన్నారు. తనను నియమించిన ఏఐసీసీ, టీపీసీసీ నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'కాళేశ్వరం'పై ప్రత్యేక సమీక్ష!

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ఇంజినీర్లతో ఇరిగేషన్ ఉన్నతాధికారులు బుధవారం ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్టు తెలుస్తున్నది. ఈ ప్రాజెక్టు నిర్మాణంపై న్యాయ విచారణ జరిపించేందుకు ప్రభుత్వం ఇప్పటికే జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్ర అధికారులు ఇటీవల కలకత్తా వెళ్లి కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఆయనకు అందజేయగా.. త్వరలో రాష్ట్రానికి రానున్నట్టు జస్టిస్ ఘోష్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇరిగేషన్ ఉన్నతాధికారులు తాజాగా ప్రత్యేక సమీక్ష నిర్వహించి, వివిధ విభాగాల అధికారులతో సమాలోచనలు చేసినట్లు సమాచారం.

సీబీఐ తీరు సరికాదు..

- మా వాదన వినకుండా ఎలా విచారిస్తారు?
- కోర్టులో కవిత తరపు న్యాయవాదుల ప్రశ్న
- తదుపరి విచారణ 26కు వాయిదా

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): ఢిల్లీ మద్యం పాలసీ కేసులో తనను సీబీఐ విచారించడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల 26కు వాయిదా వేస్తున్నట్టు రౌస్ ఎవెన్యూ కోర్టు ప్రకటించింది. ప్రస్తుతం జైలులో ఉన్న కవితను విచారించేందుకు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరీ బవేజా ఈ నెల 5న సీబీఐకి అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ 6న కవిత తరపు సీనియర్ అడ్వకేట్ విక్రమ్ చౌదరి పిటిషన్ దాఖలు చేశారు. కవితకు సీబీఐ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఆమెను విచారించేందుకు దరఖాస్తు చేసిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సీబీఐ విచారణపై స్టేటస్‌కో ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అందుకు కోర్టు తిరస్కరిస్తూ.. విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది. ఇంతలోనే సీబీఐ అధికారులు శనివారం జైలులో కవితను ప్రశ్నించడం సరికాదని ఆమె తరపు న్యాయవాదులు బుధవారం కోర్టుకు తెలిపారు. కవిత పిటిషన్‌పై కోర్టు ఇచ్చే తీర్పునకు అనుగుణంగా సీబీఐ నడుచుకుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. దీనిపై సీబీఐ తరపు న్యాయవాది స్పందిస్తూ.. కోర్టు ఆదేశాల మేరకే జైలులో కవితను ప్రశ్నించామని, కనుక ఆమె పిటిషన్‌పై తాము కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. దీనిపై కవిత తరపు న్యాయవాది మోహిత్‌రావు జోక్యం చేసుకొంటూ.. విచారణపై సీబీఐ తమకు ఎలాంటి రిప్లై ఇవ్వలేదని తెలిపారు. అనంతరం న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఇకపై సీబీఐ చేపట్టే విచారణకు ముందస్తుగా అప్లికేషన్ ఇవ్వాల్సిందిగా అడగాలని కవిత న్యాయవాదులకు సూచించారు. అయితే, సీబీఐ రిప్లై ఇవ్వకపోవడంపై తమ వాదనలు వినిపిస్తామని మోహిత్‌రావు తెలిపారు. అందుకు అనుమతించిన కోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 26 మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేసింది.

వేటగాళ్లపై పటిష్ట నిఘా

- సిద్దిపేటలో చిరుత మృతిపై అటవీ శాఖ సీరియస్

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): వన్యప్రాణుల వేట నానాటికీ అధికమవుతుండటంతో అటవీ శాఖ అప్రమత్తమైంది. వేటగాళ్లపై నిఘాను కట్టుదిట్టం చేయాలని, వన్యప్రాణుల వేటను నిరోధించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని క్షేత్రస్థాయి అధికారులను హెచ్చరించింది. ఇటీవల కనకగిరి ప్రాంతాల్లో వన్యప్రాణుల వేట, మరోవైపు సిద్దిపేటలో చిరుతపులి మృతి చెందింది. సీరియస్‌గా తీసుకున్న అటవీ శాఖ.. వేటగాళ్లు ఏర్పాటు చేసిన వలలు, ఉచ్చులను తొలగించాలని సిబ్బందిని ఆదేశించింది.

గ్రూప్-1 సజావుగా జరిగేనా?

- జూన్ 9న పరీక్ష
- 'కోడ్'తో ప్రిపరేషన్‌కు అడ్డంకులు

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తేతెలంగాణ): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం జూన్ 9న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించాలని ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. ఈ పరీక్షల కోసం మొత్తం 4.03లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే, ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జూన్ 4 వరకు కోడ్ అమలులో ఉన్నందున అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. గ్రూప్-1 పరీక్షలకు సిద్ధమయ్యే వారిలో చాలామంది నిరుద్యోగులతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిలో కొంతమంది ఎన్నికల విధుల్లో పాల్గొనే పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం వీరు ఎలాంటి ప్రిపేర్ అయ్యే అవకాశం లేకపోవడంతో తమలాంటి వారిని దృష్టిలో ఉంచుకుని కొంత సమయం ఇవ్వడం కోసం గ్రూప్-1 ప్రాథమిక పరీక్షలను వాయిదా వేయాలని కోరుతున్నట్టు సమాచారం. ప్రస్తుతం గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షలను జూన్ 9న నిర్వహించాలన్న ఉద్దేశంతోనే అధికారులు కసరత్తు చేస్తున్నట్టు చెబుతున్నారు.

బీఆర్ఎస్.. బీసీల పక్షపాతి

- శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ బీసీల పక్షపాతి అని శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ కొనియాడారు. బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ, బీసీ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 12 జనరల్ స్థానాల్లో 6 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ బీసీలకు అవకాశం కల్పించిందని తెలిపారు. రాష్ట్రంలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ బీసీలకు తీరని అన్యాయం చేశాయని, బీసీల అభ్యున్నతికి పాటుపడే బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని ప్రజలను కోరారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

ఎఎఎ - అమీర్‌పేట్ 10.45AM
ఎఎంబి - గచ్చిబౌలి 4.25PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.00AM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.50PM
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.55PM
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 11.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.25PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.35PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.55PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 4.30PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.15PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 4.15PM
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 4.30PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 5.00PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.40PM
INOX పత్తనెక్షిస్ మాల్ - కవాడీగూడ 4.30PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 1.35PM
Cinépolis లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎస్ ఎ/సి- ఉప్పల్
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 5.20PM
ఏషియన్ జెమిని - వరంగల్
పివిఆర్ యస్2 - వరంగల్
SVC గోల్డ్ - మంచిర్యాల
శివ ఎ/సి - కరీంనగర్
ముక్తా శ్రీనివాస - కరీంనగర్
రీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్‌వేణు - నిజామాబాద్

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ
తాక్కూలి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 6.00PM
మీరజ్ సినిమాస్ - ఐడిఎల్ 5.20PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.40PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40PM
లక్ష్మీనరసింహా - మియాపూర్ 4.40PM
AMR ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.40PM
ఏసీ స్క్వేర్ - ఉప్పల్ 1.20PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 4.10PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 1.15,4.45PM
ఏషియన్‌రాధిక - కాప్రా 7.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 1.30PM
విజయలక్ష్మీ ఎ/సి - ఎల్‌బినగర్
TIVOLI టివోలి ఎ/సి - సికింద్రాబాద్
శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.35PM
షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
జెపి ఎ/సి - చందానగర్ 7.45PM
SVC ఐ.టి మల్టిప్లెక్స్ - గద్వాల్
జిహెచ్‌ఆర్ ఎ/సి - కోదాడ
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
ఏషియన్‌తిరుమల - సూర్యాపేట్
మీరజ్ సినిమాస్ - రాయచూర్
GLOBAL CINEMAS LLP



SUMMER FAMILY ENTERTAINER... నేడే చూడండి

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.002.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
రాజధాని లీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.00 11.45,12.45,2.00, 2.45,3.45,5.00,7.35, 8.00,10.35,11.00 BIG SCREEN: 8.00AM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.55 11.30,1.20,4.05,7.45,10.30,11.10
PVR పెంట్రల్ - పంజాగుట్ట 9.35 10.05,11.05,1.00,4.00, 4.40,7.15,7.25,10.50
PVR ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్ 9.35 11.45,1.00,4.15,4.45, 7.25,7.35,10.50,11.00
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 9.00,9.20,10.15,10.40,12.25, 12.45,3.50,4.00,4.10,7.15, 7.35,7.35,10.40,11.00,11.10
PVR గలేరియా - పంజాగుట్ట 9.35,11.20,1.00,1.20,4.15, 4.55,7.25,7.40,10.50,11.00
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,10.15,11.25,1.10,4.25 4.45,7.25,7.35,10.30,11.00
PVR పివిఆర్ - మూసారంబాగ్ 9.35,10.15,1.00,4.15,4.50 7.25,7.35,10.50,11.00
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.10,11.10,1.00,4.15, 4.25,7.35,10.30,11.00
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 9.20,10.30,12.45,1.45,4.00 4.40,7.10,10.35,10.50
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 9.20,10.30,12.45,2.00,4.00 4.50,7.10,10.35,11.00
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 10.10,11.10,1.00,4.15, 4.25,7.35,10.30,11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 9.45,10.40,1.10,2.00, 4.15,7.05,7.35,11.00
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 9.00 9.00,9.20,11.45,12.25, 12.45,3.10,3.50,4.10,6.3 5,7.15,